# 406 క్రీస్తుని వెంబడించుట

రా – కమాను తా–ఆది

మనసు నిచ్చి వినుమా – మది ననుసరించి చనుమా ॥మనసు॥

1. అరయ యేసు సిలువ – యది – అమరపురికి త్రోవ = ఆ రమ్యమైన త్రోవ – యది యనుసరించినావ – అది యరసి చూచినావ? ॥మనసు॥
2. అది నడచి నడచి పోను – ఆనందమిచ్చి చనును = అది యేసు సిలువ ప్రాను – అది యనుసరింపదగును – అది యందరు చనదగును ॥మనసు॥
3. రక్తమయపు బాట – నీ – ముక్తికదియె యూట = భక్తులందరి యెదుట స–ద్భక్తి మెరయు పాట – లనురక్తి బాడెదరచట ॥మనసు॥
4. ఎంత పాపమైన – మదికెంత భారమైన = ఎంత దయయోగాని – యది ఎంత కృపయొ గాని – అతి శాంతి నిచ్చులోన ॥మనసు॥
5. సాటిలేనిదారి – మన – స్వామిచూపుదారి = మేటికల్వరిదారి – జనకోటి దుర్గుణహారి – మనకోటకు రహదారి ॥మనసు॥
6. వలదులోకమేల – నీ – వలపు నా కికేల = నిలువుమింక చాలు – నని బిలుచు యేసుమ్రోల – నే గొలుతు కాలమెల్ల ॥మనసు॥

–చెట్టి భానుమూర్తి

# 407 *What a friend we have in jesus*

1. ప్రీతిగల మన యేసుఁ
డెంతో గొప్ప మిత్రుఁడు
మితిలేని దయచేత
హత్తుచుఁ బ్రేమించును
క్రీస్తునొద్ద మన భార
మంత నప్పగించినన్
శక్తిగల యేసుచేత
మోఁత లెల్ల వీడును

2. నీతిగల మన యేసు
ధృతిగల మిత్రుఁడు
మృతిఁ బొంది కృపతో వి
శ్రాంతి కలిగించెను
భీతి నొందుఁ బాపు లైనఁ
జింతాక్రాంతులైనను
క్రీస్తు యొక్క దీప్తి చేత
క్రొత్త గతిఁ జూతురు



3. దయగల మన యేసు
ప్రియమైన మిత్రుఁడు
మాయలోకమందు నిజా
శ్రయుఁడై కాపాడును
భయ దుఃఖ శ్రమ లాది
మోయరాని బాధలన్
జయ మొప్ప నేర్పి యేసు
స్థాయి వృద్ధిచేయును.

4. ధారుణిలో యేసుగాక
వేరుగొప్ప మిత్రుఁడా?
పరలోకమందు యేసే
వీరుడౌ రక్షకుఁడు
నారకుల! గావ వేగఁ
గ్రూర హింసఁ బొందెను
కరుణించి నిచ్చి ప్రతి
ప్రార్థన నాలించును.

– జోసెఫ్ మెడ్లికాట్ స్ట్రీవెన్

# 408 *Jesus, Lover of my soul*

1. యేసూ, యాత్మ ప్రియుఁడా
నిన్ను నాశ్రయించితి
లేవఁగాఁ దరంగముల్
గాలివాన కొట్టఁగా
లోకబాధ లన్నిటన్
నన్ను దాఁచు రక్షకా
రేపునకు నద్భుము
నాదు యాత్మన్ బ్రోవుము

2. దిక్కు లేని యాత్మకు
వేఱె ప్రాపు లేదిఁక
ఒంటిగాను విడ్వక
నన్ను నాదరించుమీ
నిన్నె నమ్మి యుంటిని
నీవె నా సహాయము
కాపులేని నా తలన్
కాయుమా నీ నీడను

3. క్రీస్తు నిన్నెఁ గోరుదున్
దొర్కు నన్ని నీ కడన్
పడ్డ హీను నెత్తుమీ
స్వస్థపర్చు రోగులన్
న్యాయశుద్ధ నామము
నీదె, నేను పాపిని
నేను పాపపూర్ణుఁడన్
నీవు ప్రేమారూపివి

4. పాపమెల్ల మాన్పఁగా
నీదు ప్రేమ చాలును
మాన్పు నీళ్లు నాయెదన్
శుద్ధి చేయఁగా నిమ్ము
నీవు బ్రతుకు టూటవు
త్రాగనిమ్ము నీదరిన్
పుట్టి నాదు నాత్మలో
నెల్ల ప్రొద్దు పొరుమీ

– చార్లెస్ వెస్లీ

అను :బి.న్యూవెల్